# సూర్య

www.suryaa.com

## విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

ఖమ్మం రూరల్, కల్లూరు రూరల్, ఏన్కూర్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :

సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525



# సూర్య

www.suryaa.com


18వ వసంతంలోకి...






గురువారం 6, ఫిబ్రవరి 2025 8 పేజీలు


# ఛీ... ఛీ ... "చీడపురుగు"



- సంఘం ముసుగులో అధికారులకు బెదిరింపులు
- వెలుగులోకి వస్తున్న" శంకర్ " చిట్టా పద్దులు
- ఎస్సి కార్పొరేషన్ లో షిఫ్ట్ డిజైర్‌లు
- పనిచేయలేరు కానీ వంట మాస్టారు ఉద్యోగం
- ప్రభుత్వ శాఖల్లో " కోటా " చేతివాటాలేన్నో
- ద్రుష్టి సారించిన ఇంటెలిజెన్స్ అధికారులు

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ ) - ఎస్సి ,ఎస్టీ ,బిసి ,మైనారిటీ సంఘం ముసుగుతో శంకర్ అనే ఛీ(షి)టర్ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో చేస్తున్న బెదిరింపుల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి . ఇతను అడుగుపెట్టని ప్రభుత్వ కార్యాలయాలు లేవు ..బెదిరించని అధికారులు లేరు .ఇంత జరుగుతున్నా అధికారులు బయటపడటం లేదు ఏంట్రా అంటే ఎస్సి ఎస్టీ అట్రాసిటీ శంకర్ కు ఆయుధంగా మారింది .విద్యార్థులకు ,సంబంధిత వర్గాలకు న్యాయం చేస్తామని ఐదుగురు కమిటీ సభ్యులతో సంఘాన్ని ఏర్పాటు చేసుకుని ఆ నలుగురితో అధికారులను బెదిరిస్తూ తనకు కావాల్సిన పనులను చక్కబెట్టుకుంటాడని విశ్వసనీయ వర్గాలు తెలియచేస్తున్నాయి . పత్రికల్లో వచ్చిన కథనాలను కూడా తనకు కావాల్సిన రీతిలో మలుచుకుంటాడనే పేరుకూడా లేకపోలేదు. అనేక పోలీస్ స్టేషన్లలో ఇతనిపై పలుమార్లు కేసులు నమోదైనట్లు ,ప్రస్తుతం పాల్వంచ పి ఎస్ లో ఏజెన్సీ వారు పెట్టిన కేసులో బెయిల్ మీద తిరుగుతున్నట్లు సమాచారం.


వివరాలు 2లో..




## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణకు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం
- మహిళ ప్రాంగణం సందర్శించి, శిక్షణ పొందుతున్న మహిళలతో ముచ్చటించి వారితో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్




7లో





8లో


## ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ ఐ.బి.ఎం. తో యస్.బి.ఐ.టి. అవగాహనా ఒప్పందం

## నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో నాయకులకు ఘన సన్మానం




6లో


## ఇసుక బండ్ల యజమానులను హెచ్చరించిన తహశీల్దార్



మధిర, సూర్య మేజర్ న్యూస్ : వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మధిర తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు హెచ్చరించారు. గృహ అవసరాల కోసం ఇతర అవసరాల కోసం ఇసుకబండ్లతో ఇసుక తోలుతూ మరో ప్రక్క ఇసుక వ్యాపారులకు సహకరిస్తున్నారని మీడియాలో వచ్చిన కథనాలకు బుధవారం ఇసుక బండ్ల యజమానులను తాసిల్ ఆఫీసు నందు సమావేశపరిచారు.

## ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా...

- ఇదెక్కడి న్యాయం...
- కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- మాజీ ఎమ్మెల్యేలు బాణోత్ హరిప్రియ, రేగా కాంతారావు




4లో

సూర్య
www.suryaa.com
గురువారం 6, ఫిబ్రవరి 2025

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి..






## వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి..

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని వైద్యశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వాట్, గర్భిణీ స్త్రీల వార్డ్,మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. కుక్క కాటు ఇచ్చే వ్యాక్సినేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిడెంట్ రాంప్రసాద్, డాక్టర్లు శైలేష్, మోహన్ వంశీ, ప్రసాద్, రాంప్రసాద్, లావణ్య, నర్సింగ్ సూపరిడెంట్ సరళ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా...

**ఇల్లందు సూర్య (మేజ ర్ త్ న్యూస్)-** ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ఇకముందు అక్రమ అరెస్టులతో అధిరేది లేదు బెదిరేది లేదని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. బుధవారం స్థానిక అయితా ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండల బేతపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ అరెస్టు పూర్తిగా అక్రమమని, అనైతికమని అన్నారు. విత్తనాల విషయంలో జరిగిన వివాదంలో రైతులు ఎటువంటి కేసులు కోరుకోకుండా కేవలం తమకు నష్టపరిహారాన్ని చెల్లిస్తే చాలు అని చెబుతున్నా కూడా కొందరు కాంగ్రెస్ నాయకులు కావాలని ఉద్దేశపూర్వకంగా లక్కినేని సురేందర్ ను కేసులో ఇరికించి రాక్షసానందాన్ని పొందుతున్నారని, కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజా సంక్షేమాన్ని వదిలి కేవలం పోలీస్ స్టేషన్ ల చుట్టూ పోలీసుల అధికారుల చుట్టూ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరగాల్సిన పరిస్థితి వస్తుందని ఎద్దేవా చేశారు.. పోలీస్ పహారాలో నియోజకవర్గంలో పరిపాలన సాగుతుందని ప్రభుత్వ వైఫల్యాల మీద ప్రతిపక్ష హెూదాలో ప్రశ్నించిన తమ్ సోషల్ మీడియా నాయకులను కూడా స్టేషన్ కి పిలిపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పరిపాలన చేతకాక... ముఖం సరిగా లేక అద్దం నేలకు వేసుకొని కొట్టాడంట ఒకడు అనే సామెత లాగా నేడు నియోజకవర్గ పరిపాలన ఉందని ప్రజలు అంటున్నారని ఎద్దేవా చేశారు. ఇటువంటి అక్రమ అనైతిక పిట్ట బెదిరింపులకు అదిరేది లేదు బెదిరేది లేదు అని అనవసరంగా అధికార పార్టీ వారి



మాటలు విని పోలీస్ అధికారులు కూడా అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని భవిష్యత్తులో భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తే ఈ అధికారుల పరిస్థితి ఏమిటి ..??అని ప్రశ్నించారు..?? నేడు నియోజకవర్గంలో గ్రామసభలలో వార్డు సభలలో ఎక్కడ చూసినా పోలీస్ పహారాలో జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ జిల్లా నాయకులు సిలివెరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ,ఎస్ రంగనాథ్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, ఇల్లందు మండల ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావు సింగ్, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బరావత్ లాల్ సింగ్, ఇల్లందు పట్టణ నాయకులు అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, సనా రాజేష్, ఇల్లందు మండలం ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, ఇల్లందు మండల యువజన నాయకుడు, భూక్య సురేష్, వార రమేష్, రఘువీరా రెడ్డి,గోపి, పుందూరి లక్ష్మీనారాయణ, ములుగుండు ఉపేందర్, ఇల్లందు పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు గంగ్రాతి చంద్రావతి, నారాయణమ్మ, నాయకులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను ఆకస్మిక తనికి నిర్వహించిన న్యాయమూర్తి జి.భానుమతి






**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం కొత్తగూడెంలోని నాలుగు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళాశాల బాలికల వసతిగృహము ఏ పవర్ హౌస్ బస్తీ, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ ఏ పవర్ ఆఫ్ బస్తి, సింగరేణి ఉమెన్స్ కాలేజీ ఎదురుగా ఉన్న బీసీ బాలికల వసతి గృహము, ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్బంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహర మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. ఈ నాలుగు హాస్టల్స్ లలో ఆహారపు మెనును, సమయపాలన పాటించని సిబ్బంది పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి తో పాటు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీలో పాల్గొన్నారు.

# త్రిష భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలి

### గొంగిడి త్రిష ను సన్మానించిన సీఎం



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** అండర్ -19 టి 20 వరల్డ్ కప్ విన్నింగ్ జట్టు సభ్యురాలు, తెలంగాణలోని భద్రాచలం కు చెందిన గొంగిడి త్రిషకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1కోటి నజరానా ప్రకటించింది. ఈక్రమంలో సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ని బుధవారం గొంగిడి త్రిష కలిశారు. ఈ సందర్భంగా త్రిషను సీఎం అభినందించి శాలువతో సత్కరించారు. అండర్ 19 ప్రపంచ కప్ టీం లో మరో సభ్యురాలు ధృతి కేసరి, టీం హెడ్ కోచ్ నౌషిన్ ట్రైనర్ శాలినికి రూ10 లక్షల చొప్పున ప్రకటించారు. త్రిషను సత్కరించిన సీఎం భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం,మహబూబాద్ ఎంపీలు రఘురాం రెడ్డి, బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సిఎస్ పాల్గొన్నారు.

# బాల మేళా ను ప్రారంభించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాజీద్




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలో నిర్వహిస్తున్న బాల మేళా 2025 కార్యక్రమాన్ని బుధవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి వాజీద్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలల్లో బాలమేళా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బాలమేళా కార్యక్రమంలో అక్షరాస్యత, సంఖ్య శాస్త్రం, పునాది ద్వారా విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ఈ బాల మేళా ద్వారా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ బాల మేళా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బాల మేళాలో పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను కాంప్లెక్స్ స్థాయిలో ఎంపికైన విద్యార్థులను కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సి అర్ పి బానోత్ సేవియా, కార్యదర్శి శ్రీరాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, శ్రీకృష్ణ, రవి, శంకర్, ఉపాధ్యాయులు లోకేష్, రామ్ సింగ్, రాధా, శరత్, భద్రు, కౌసల్య, విద్యార్థులు, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో కామేష్ శక్తి ఏంటో చూపిస్తాం

### జేబీపీ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్

### జైభీమ్ రావు భారత్ పార్టీలో చేరిన యెర్రా కామేష్



**కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో జేబీపీ వినూత్న రాజకీయ శక్తిగా ఎదగనుందని అందుకు అనుగుణంగా హైకోర్టు న్యాయవాది సీనియర్ నాయకులు యెర్రా కామేష్ ను విస్తృతంగా వినియోగించుకుంటామని జేబిపి జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం విజయవాడలోని జాతీయ పార్టీ కార్యాలయంలో బీఎస్పీకి రాజీనామా చేసిన పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తన అనుచరులతో కలిసి జైభీమ్ రావు భారత్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జాతీయ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన నాయకులు కామేష్ ను అన్ని పార్టీలు కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఒక నూతన రాజకీయ శకానికి నాంది పలకనుందని అందుకు తొలి అడుగుగా సీనియర్ నాయకులు కామేష్ చేరిక జరిగిందని తెలిపారు. పార్టీని ముందుండి నడిపించే క్రమంలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలను కామేష్ కు అప్పగించడం జరుగుతుందని తెలిపారు. కామేష్ తోపాటు గంధం మల్లికార్జున రావు, నాగుల రవికుమార్, వినయ్, సోను, కొండా రాజేష్, మద్దిరాళ్ళ కిషోర్, బన్ను, నీలం సుబ్బారావు తదితరులు పార్టీలో చేరారు.

# మల్లుపల్లిలో విషాదం..

## -కూలీ పనులకెళ్లి ముగ్గురు మృతి







**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మల్లుపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు హైద్రాబాద్ లోనీ ఎల్ బి నగర్ ప్రాంతంలో పనిచేస్తూ మంగళవారం ప్రమాదవశాత్తు మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన ఆళ్ళకుంట.వీరయ్య(45) ,ఆల్లకుంట. రాము(20), ముంతంగుల .శ్రీనివాస్(20) హైద్రాబాద్ లో నీ ఓ అపార్ట్మెంట్ నిర్మాణం కోసం సెల్లార్ మట్టి తవ్వకాలు పని కుదిరించుకొని గత రెండు నెలల నుండి పని చేస్తున్నారు.ఈక్రమంలో మంగళవారం కూడా అదే సెల్లార్ తవ్వకాలు చేస్తుండగా ఒక్కసారిగా మట్టి పెళ్ళాలు విరిగి (కూలీ) పనిచేస్తున్న వారిపై పడటంతో ముగ్గురు మృతి చెందారు.ఒకే కుటుంబానికి చెందిన వారు తండ్రి ,కొడుకు,మేనల్లుడు ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాయ ఛాయలు అలుముకున్నాయి. వీర య్యకు ఇద్దరు కుమారులు పెద్దకుమారుడు రాము,మేనల్లుడు ముంతాం గుల.శ్రీనివాస్ తల్లి గత ఏడాది క్రితం అనారోగ్యంతో మృతిచెందింది.

# బిల్లం కంటి నారాయణ దశదిన కర్మకు హాజరైన మాజీమంత్రి పిఏ



**ఖమ్మం టౌన్ న్యూస్**

రుద్రంకోట బిళ్లకంటి నారాయణ దశదిన కర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిఏ రవికిరణ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ హాజరైనారు ఈ కార్యక్రమంలో,యూత్ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్,15డివిజన్ ప్రెసిడెంట్ రవి,నాయకులు సత్యవర్ధన్ రెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు. నారాయణ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# రాయన్నపేటలో సినీ నిర్మాత కేపీ చౌదరి అంత్యక్రియలు

## - తండ్రికి తల కొరివి పెట్టిన పదేళ్ల తనయుడు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ఇటీవల గోవాలో ఆత్మహత్య చేసుకున్న మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన బోడేపూడి కృష్ణ ప్రసాద్ చౌదరి అంత్యక్రియలను రాయన్నపేట గ్రామంలో బుధవారం కుటుంబ సభ్యుల నిర్వహించారు. తండ్రి కృష్ణ ప్రసాద్ చౌదరికి తనయుడు కార్తికేయ తలకొరివి పెట్టాడు. అంత్యక్రియలలో సినిమా రంగానికి చెందిన ఆర్టిస్టులు హేమ, హేమ తనయురాలు సుప్రీత, సురేఖ వాణి, జ్యోతి, దేవి ఇంకా పలువురు ఆర్టిస్టులు, గోవా, హైదరాబాద్ లకు చెందిన స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేపి చౌదరి ప్రతి దీపావళికి రాయన్నపేట వస్తాడని, ఆ రోజు దాదాపు గ్రామస్తులందరికీ ఉచితంగా బాణసంచా ఇస్తాడని, తెల్లవార్లు తన ఇంటి ముందు బాణసంచా కాలుస్తూ అందరితో కలిసి మెలిసి ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు. అప్పుడప్పుడు తల్లి వద్దకు వచ్చేవాడని, ఎవరైనా పిలిస్తేనే మాట్లాడేవాడని అటువంటివాడు ఆత్మహత్య చేసుకోవడం తమకు ఆశ్చర్యం కలుగుతుందని గ్రామస్తులు ఒకింత బాధని వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చారిత్రాత్మకం

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు

## -మాదిగల దామాషా ప్రకారం 11 శాతం రిజర్వేషన్ ను అమలు జరపాలి




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

మూడు దశాబ్దాల కాలంగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో సమన్యాయం, సామాజిక న్యాయం ఉందని సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, అణగారిన వర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీలోని 59 ఉపకులాలకు దామాషా ప్రకారం సమన్యాయం, సామాజిక న్యాయంకోసం జరుగుతున్న పోరాటానికి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అవాంతరాలు ఎదురైనప్పటికీ ఎస్సీ వర్గీకరణను అమలు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్, సబ్ కమిటీ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, సీతక్క సహకారంతో ఎస్సీ వర్గీకరణను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వర్గీకరణ ఉద్యమంలో ఎంతోమంది అమరులయ్యారని, జైలు పాలయ్యారని అయినప్పటికీ ఉద్యమాన్ని ముందుకు నడిపి వర్గీకరణ విజయాన్ని ముద్దాడిన మందకృష్ణ మాదిగ అన్న కు శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నానన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 9శాతం కాదు దామాషా ప్రకారం 11శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు వేల్పుల నరసింహారావు, నాయకులు ఎర్రగుట్ట రమేష్, లంకా వెంకటేశ్వర్లు, ఊదగాని రంజిత్, గుండ్ల రత్నబాబు, కనకం ముత్తయ్య పాల్గొన్నారు.


# ప్రజా వైద్యులు గంగరాజు జన్మదిన వేడుకలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 5 :**

మండల పరిధి తాళ్ళూరు వెంకటాపురం ఎస్సీ (మాల పల్లి) గ్రామ కమిటీ అధ్వ ర్యంలో బుదవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రముఖ ప్రజా వైద్యులు వేము గంగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అందులో బాగంగా అంబేద్కర్ కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతీ ఒక్కరికీ వైద్య రంగంలో వైద్యం అందిస్తూ ప్రతీ ఒక్కరికీ ఒక గొప్ప దేవుడుగా వారి హృదయాల్లో నిలిచి పోయిన మన గంగరాజుకు జన్మదినం సందర్భంగా ప్రతీ ఒక్కరూ పేరు పేరున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ శ్రీనివాసరావు, సోంభత్తిని కృష్ణ,జొన్నలగడ్డ శ్రీనివాసరావు వినుకొండ రాంబాబు జొన్నలగడ్డ బాలు కందిమళ్ళ సురేష్ సుదర్శన్ కె సుందరావు కె బాలు వి సుందరరావు మర్రికట్ల డేవిడ్,(చిన్న) మర్రికట్ల డేవిడ్, జొన్నలగడ్డ అనిల్ భాస్కరరావు రాజా మర్రికట్ల చిన్నదరగయ్య, దాసు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్నికల విధుల పట్ల అప్రమతంగా ఉండాలి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల విధుల పట్ల అప్రమతంగా ఉండాలని నేలకొండపల్లి తహశీల్దార్ జె.మానిక్ రావు సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఎలాంటి వివాదాలకు వెళ్లవద్దని సూచించారు.బాధితులు చేసుకున్న దరఖాస్తులను నిష్పక్షపాతంగా వెరిఫికేషన్ చేయాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూసే బాధ్యత ను తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పల్లెలలో వివాదాలకు పాల్పడే వారిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ లో క్షేత్ర స్థాయిలో ఉన్నది ఉన్నట్లు గా రిపోర్ట్ ఇవ్వాలని అన్నారు.చిన్న తప్పిదం చేసినా బాద్యులు అవతారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో ఎం.యర్రయ్య ఈజీఎస్ ఏపీవో ఆర్ సునీత,ఈసీ శేషగిరిరావు,ఏఎస్ఐ సీతారాములు,ఆయా పంచాయతి కార్యదర్సులు,ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# చేతిరాత అందరి మన్ననలు తెస్తుంది

## - చేతిరాత నిపుణులు రమేష్,- విశ్వశాంతి చేతిరాత మెరుగుదలపై అవగాహన



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

అక్షరాలు అందంగా రాయడం నేర్చుకుంటే అందరి మన్ననలు పొందవచ్చని తెలుగు రాష్ట్రాలలో పలుచోట్ల శిక్షణ ఇస్తున్న ప్రముఖ చేతిరాత నిపుణులు విస్సంపల్లి రమేష్ అన్నారు.బుధవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు తెలుగు ,ఆంగ్లం, హిందీ భాషలలో చేతిరాత మెరుగుపరచుకొనుటకు అవగాహన క్రమం నిర్వహించారు.చేతిరాత నిపుణులు రమేష్ మాట్లాడుతూ.. అక్షరాలు కుదిరించి రాయడం సాధన చేయడం ద్వారా చేతిరాత మెరుగుపరచుకోవచ్చని సూచించారు.. అదేవిధంగా చిన్న, చిన్న గీతలు ప్రాక్టీస్ చేయడం ద్వారా ఆంగ్ల అక్షరాలు సులువుగా రాయవచ్చు అని సూచించారు. చేతిరాత మెరుగుపడితే తలరాత కూడా మెరుగుపడుతుందన్నారు.ముఖ్యమైన కొన్ని అక్షరాలు కుదిరించి రాయటం సాధన చేస్తే మిగిలిన అక్షరాలను సులువుగా రాయవచ్చు అని ప్రాక్టికల్ గా వివరించారు.. రాసేటప్పుడు పెన్, పేపర్ పట్టుకునే విధానం వివరించారు.అందంగా రాయడం వలన మార్కులు పెరగడం మాత్రమే కాక ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుంది అన్నారు . జ్ఞాపకశక్తి , ఏకాగ్రత పెరుగుతుందన్నారు. మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కొన్ని ముఖ్యమైన అక్షరాలు ప్రాక్టీస్ చేస్తే మిగిలిన అక్షరాలు రాయటం ఎలా తేలిక అవుతుందో రాసి చూపించారు. తగిన పెన్ను, పేపర్ ఎంపిక చేసుకొని నిదానంగా రాయటం ప్రాక్టీస్ చేస్తే కొద్దిరోజుల తర్వాత అద్భుతంగా రాయటం అలవాటు అవుతుందన్నారు.

**కరాటే విజేతకు అభినందన.**

...రెండు రోజుల క్రితం ఖమ్మం లో జరిగిన జాతీయస్థాయి కుంగ్ఫు కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో ప్రశంసా పత్రం పొందిన బోర్ర మన్వితను ఈ సందర్భంగా అభినందించారు. అతనికి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ పిచ్చయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. మన్విత్ విశ్వశాంతి లో ఆరో తరగతి చదువుతున్నాడు. కార్యక్రమంలో విశ్వశాంతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడల్లో వియ్యం బంజర్ పోలీసుల ఉత్తమ ప్రదర్శన

## -పథకాలు సాధించిన మజీద్ భాషా, వెంకటేశ్వరావు, - అభినందించిన సిపి సునీల్ దత్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వియ్యం బంజర పోలీస్ స్టేషన్ కు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శనతో సత్తా చాటారు. ఇటీవల జరిగిన మూడవ రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో వివిఎం బంజర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ కె.మజీద్ భాష, టేబుల్ బి. వెంకటేశ్వరావు ఉత్తమ ప్రదర్శనతో పథకాలు సాధించారు.

షార్ట్ ఫుట్ విభాగంలో మజీద్ భాష బంగారు పతకం, హ్యాండ్ బాల్ విభాగంలో బి. వెంకటేశ్వరావు కాంస్య పథకాన్ని సాధించారు. ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఇరువురిని అభినందించి ప్రశంస పత్రాలను అందించారు. వివిఎం బంజర పోలీస్ స్టేషన్ తరఫున బంగారం, కాంస్య, పథకాలు సాధించిన మజీద్ భాష, వెంకటేశ్వరరావు లను సీఐ ముత్తి లింగయ్య, ఎస్ ఐ కే. వెంకటేష్ లు అభినందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేంసూర్ ఎస్సై వీరప్రసాద్, ఏఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది హెచ్ సి సిహెచ్, వెంకటేశ్వరావు, హెచ్ సి పెంటయ్య, పిసి కె. సురేష్, పిసి ఎన్. శ్రీనివాసరావు, పిసి పుల్లయ్య, పిసి లక్ష్మీ ప్రసన్న, ఇతర సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.



# జమలాపురం పాఠశాలకు పూర్వ విద్యార్థులు బెంచీలు వితరణ

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని జమలాపురం ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రమేష్ గద్దల కిరణ్ డెస్క్ బెంచ్ లను ప్రధానోపాధ్యాయు రాలు నాగులంచ జ్యోతి శ్రీ కి బుధవారం అందించారు.రమేష్ ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్నారు.కిరణ్ ప్రస్తుతం ఇండియన్ బోర్డర్ సెక్యూరిటీలో పనిచేస్తున్నారు. వీరిరువురు దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్నప్పటికీ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని విద్యార్థుల సమస్యలను తెలుసుకొని డెస్క్ బెంచీలను అందించినందుకు హెచ్ఎం జ్యోతి శ్రీ వారిని అభినందించారు.వీరిని ఆదర్శంగా తీసుకొని పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేములపల్లి బాలకృష్ణ, వీరమాచినేని వత్సల దేవి, పద్మజ సోమలక్ష్మి యాకోబు,తిరుమల, సుమలత,కాకుమాను లక్ష్మి,గ్రామస్తులు ముల్లంగి గాబ్రియేలు,లాజర్, గద్దల రాజశేఖర్,మేషపోగు శ్రీనివాసరావు,గద్దల కిషోర్,దాతల కుటుంబ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన టీఎన్జీవో నాయకులకు ఘన సన్మానం







**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఫైర్ సర్వీసెస్ అసోసియేషన్ రిటైర్డ్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో నూతనంగా ఎన్నికైన టిఎన్ జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పెద్దినేని శ్రీనివాసరావు లను కార్యవర్గ సభ్యులందరినీ ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా నాయకులు విజయకుమార్ జైపాల్, ఎర్ర రమేష్, తాళ్లూరు శ్రీకాంత్, లలిత కుమారి, రాధికా రెడ్డి, పెద్దినేని రాధాకృష్ణ, భూసా చంద్రశేఖర్, ఏలూరి కోణార్, కరణ్ సింగ్ , ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, విజయ్ కుమార్, నెల్లూరి రవి, జొన్నలగడ్డ మన్మధరావు, ముఖిత్ ఫైర్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు టి కృష్ణమూర్తి, ఎడ్.కే.మీరా సాహెబ్ కోశాధికారి దారం లక్ష్మి నారాయణ సలహాదారులు మోహనరావు, గుడిపుడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**



మండలంలోని వల్లాపురం గ్రామ ంలో మొక్కజొన్న పం టకు సాగు నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లిన రైతు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. గ్రామానికి చెందిన వడ్డేపూడి రమేష్ (43) తనకున్న ఎకరం పొలంతో పాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. బుధ వారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో తాను సాగు చేస్తున్న మొక్కజొన్న పంటకు మోటర్ల సహాయంతో తాగునీరు పెట్టెందుకు పొలం వద్దకు వెళ్ళాడు.రమేష్ పొలం వద్ద విద్యుత్ మోటార్ నడుస్తూ పొలం వద్ద ఎవరు కనబడకపోవడం గమనించిన మరో రైతు యలమాటి లక్ష్మణ్ రమేష్ కోసం గాలించగా పొలాల సమీపంలో ఉన్న బావి వద్ద రమేష్ చెప్పులు, కండువా కనిపించాయి. దాంతో స్థానిక రైతు లక్ష్మణ్ రమేష్ భార్య కృష్ణవేణికి, స్థానికులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినాడు. ఆ తర్వాత స్థానికులు రమేష్ కోసం బావిలో గాలించుగా మృతదేహం లభ్యమైంది. మృతునికి భార్య కృష్ణవేణి, కుమార్తె కీర్తి ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మీ గ్రామ అభివృద్ధి మీ చేతుల్లో వుంది - డాక్టర్ మట్టా దయానంద్

## -ప్రతి పక్ష పార్టీ మాటలు ఎవరు పట్టించుకోవద్దు.

## -కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే విజయాన్ని చేకూరుస్తాయి

## -కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



రానున్న స్థానిక ఎన్నికలలో ప్రతి పంచాయతీ నుంచి జెడ్పిటిసి ఎంపిటిసి కాంగ్రెస్ ఖాతాలోకి తప్పనిసరిగా రావాలి అని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో డాక్టర్ మట్టా దయానంద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దయానంద్ గ్రామాల వారీగా కాంగ్రెస్ నాయకులు నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం దయానంద్ మాట్లాడుతూ త్వరలో స్థానిక ఎన్నికలు నోటిఫికేషన్ తెలంగాణ రాష్ట్ర0 లో రానున్న సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్నిటిని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి తెలియజేసి ప్రతి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఖండ విజయం తో గెలవాలి అని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు తెలియజేసారు.ప్రతి పక్ష పార్టీ మాటలు ఎవరు పట్టించుకోవద్దు అని ఆ పార్టీ పని అయిపోయింది అని ఆనాడు, ఈనాడు కేవలం మాటలు గారడీ మాత్రమే అని కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు .ఎన్ని ఇబ్బందులు వున్న ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలు తో పాటు ఇవ్వని హామీలు కూడా తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించింది అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలే ఈనాడు మీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తాయి అని కాంగ్రెస్ శ్రేణులకు తెలిపినరు. ఎటువంటి గ్రూపులు లేకుండా అందరు కలిసి కట్టుగా కాంగ్రెస్ అభ్యర్థి ని ఎన్నుకొని గెలిపించాలి అని సూచించారు. మీ గ్రామ అభివృద్ధి మీ చేతుల్లో వుంది అని పలు సూచనలు, సలహాలు అందించినరు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# ఘోర రోడ్డు ప్రమాదం

## -ఒక వ్యక్తి మృతి.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం నాడు మండల పరిధిలోని తాళ్లమడ గ్రామంలో చోటు చేసుకుంది. సత్తుపల్లి పట్టణానికి చెందిన ఎస్కే. షాజహాన్ (35), ఎస్కే. ఆసిఫ్ స్వగ్రామానికి వస్తుండగా లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో షాజహాన్ అక్కడికక్కడే మృతిచెందగా తీవ్ర గాయాలైన ఆసిఫ్ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వద్ద మృతుని బంధువుల రోదనలతో మిన్నంటాయి. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు అర్థికంగా ఎదగాలి...

## –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నైపుణ్యతతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. బుధవారం నగరంలోని టేకులపల్లిలోని దుర్గా బాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక ్టర్ సందర్శించారు. ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలు కలెక్టర్ కు పూలమొక్కలు అందించి ఘనంగా స్వాగతించారు. మహిళా ప్రాంగణం అధికారిణి వేల్పుల విజేతతో కలిసి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగి కావాల్సిన మౌళిక సదు పాయా లను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్స్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. మహిళలకు స్వయం ఉపాధి సహకారానికి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బంది పనితీరుకు కితాబు ఇచ్చారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో వృత్తి శిక్షణ పొందు తున్న మహిళలు, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖిగా ముచ్చటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ నిచ్చి వారికి స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో జిల్లా మహిళా ప్రాంగణంలో ట్రైనింగ్ ఇస్తున్నామని అన్నారు. నేటి సమాజంలో పోటీ ప్రపంచానికి ధీటుగా ప్రతీ మహిళకు శిక్షణ అందించి జీవనోపాధి పొందే విధంగా మహిళా ప్రాంగణం ద్వారా పూర్తి భరోసా లభిస్తుందని తెలిపారు. ఆడపిల్లలు అర్థికంగా గొప్ప స్థాయికి ఎదగడం కోసం కేవలం ఉపాధి కల్పనలోనే కాకుండా వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి కూడా శిక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కేవలం శిక్షణ వరే ే పరిమితం కాకుండా శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధి కూడా కల్పిస్తున్నామని చెప్పారు. శిక్షణ తర్వాత సబ్సిడీ రుణాలు కూడా ఇప్పి ంచేందుకు మహిణా ప్రాంగణం సహకరిస్తుందని అన్నారు.ఎం.పి . హెచ్ .డబ్ల్యు. / ఏ.ఎన్.ఎం కోర్సుల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండవ ర్యాం కులు సాధించిన మహిళా ప్రాంగణం నర్సింగ్ విద్యార్థులను కలెక్టర్ అభినందించి, మెమెంటోలను బహుకరించారు. విద్యార్థినులకు స్టడీ, ఉపాధి అవకాశాల మెటిరియల్ ను అందించారు. వరుసగా రెండోసారి కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులను మహిళా ప్రాంగణం కైవసం చేసుకున్న ందేకు కృషి చేసిన మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత ను శాలువాతో కలెక్టర్ సన్మానించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థినులు, శిక్షణ పొందుతున్న మహిళాలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది సరస్వతి, స్పందన, హిమ బిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, పల్లవి, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి ఉన్నారు.

# పది నెలలుగా జీతం లేని బోరు మెకానిక్!

## – ఫస్తులు ఒడి ప్రజల దాహార్తిని తీరుస్తున్న బోరు మెకానిక్ లక్ష్మీనారాయణ

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం 24 గ్రామపంచాయతీలో ఎక్కువగా ప్రజలు మంచి నీటి బోర్లపై ఆధారపడి ఉన్నారు. మిషన్ భగీరథ నీరు వస్తున్న అప్పుడప్పుడు రిపేర్లతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు బోర్లే దిక్కు. మండలంలో ఏకైక మెకానిక్‌గా ఉన్న లక్ష్మీనారాయణ నిత్యం ప్రజల దాహార్తిని తీరుస్తూ. తను మాత్రం పది నెలలుగా జీతం లేకుండా పనిచేస్తున్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మెకానిక్ లక్ష్మీనారాయణకు జీతాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 5 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు గుత్తా వంశీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుత్తా వంశీ మాట్లాడుతూ నరేంద్ర మోడి ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ 2025–26 సంవత్సర మునకు గానూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ పెద మధ్యతరగతి కుటుంబంలో కూడా ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గుత్తా వంశీ అన్నారు ఈ కార్యక్రమములో బీజేపీ నాయకులు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కోటేరు మోహన్ రెడ్డి, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు మణి, ఎస్సీ మోర్చ సభ్యులు ఈర్జాల రాంబాబు, మండల ప్రధానకార్యదర్శి భూక్యా బాలాజీ, రామచంద్రయ్య, నరసింహరావు రఘునాథపాలెం బూత్ అధ్యక్షులు రమేష్, శ్రీను, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదివి విజయం సాధించాలి .....

## –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, –ఆరోగ్యంపై విద్యార్థులు శ్రద్ధ పెట్టి బయటి ఫుడ్ తీసుకోవడం మానివేయాలి
## –జీవితంలో సులభంగా ఏది రాదు... వచ్చినా మన దగ్గర ఉండదు
## –ఎన్.ఎస్.పి. క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జీవితంలో విద్యార్థులు ప్రణాళికతో చదివి నిర్దేశించుకున్న లక్ష్యం సాధించడంలో విజయవంతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక ఎన్.ఎస్.పి. క్యాంప్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో వేగంగా నడిపితే ప్రమాదాలు జరుగుతున్నాయనే భయం చాలా మంచిదని, భయం అనేది సర్వ సాధారణ మని, ప్రతి మనిషికి భయం ఉంటుందని, సమయంతో భయాన్ని ఎలా మేనేజ్ చేయాలో నేర్చుకోవాలని అన్నారు. అలాగే పరీక్షల గురించి భయం తగ్గాలంటే ముందు నుంచే ప్రణాళికతో చదవాలని అన్నారు. మనకు జీవితంలో ఏది సులభం కాదని, శ్రమ లేకుండా వస్తే మనకు విలువ ఉండదని అన్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు క్రమ పద్ధతిలో కష్టపడాలనీ, ఈ రోజు పని రేపటికి వాయిదా వేయవద్దని, పనులు వాయిదా అలవాటు పడితే లక్ష్యాలను చేరుకోలేమని, జీవితంలో సరైన సమయంలో లక్ష్యం దిశగా పని చేయకపోతే గొప్ప భవిష్యత్తు కోల్పోతామని అన్నారు.రాబోయే నెల రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలని, బయట జంక్ ఫుడ్, చిప్స్ తిన వద్దని, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. మనం ఎంత పరీక్షకు సిద్ధమైన ఆరోగ్యంగా లేకుంటే ఆశించిన ఫలితాలు సాధించలేమని ఆరోగ్యాన్ని చూసుకోవడం కూడా కీలకమని కలెక్టర్ తెలిపారు. మన లక్ష్యాలను ఎలా సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని, లేని వాటి గురించి ఆలోచిస్తూ కూర్చుంటే వైఫల్యాలే వస్తాయని, మన వైఫల్యాలకు ఇతరులను ఎప్పుడూ దూషించవద్దని, ఎక్కడ పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, పరీక్షలలో మనం ఎలా రాస్తామనే అంశం మాత్రమే మనపై ఆధారపడి ఉంటుందని, మన పనిని మనం జాగ్రత్తగా, సరిగ్గా చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు తమపై నమ్మకం పెట్టుకోవాలని, ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధం కావాలని, మన స్నేహితులు ఏ సబ్జెక్టులో వీక్ గా ఉన్నారో అందులో వారికి అవసరమైన శిక్షణ అందించాలని, మనతో పాటు మన స్నేహితులు కూడా బాగా పరీక్షలు రాసేలా వారిని సన్నద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులు నమ్మకంతో పరీక్షలు రాయాలని, జీవితంలో మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎన్ని ఆటంకాలు వచ్చిన సాధించాలని, గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు మోటివేషన్ స్పీకర్ నాగేశ్వర్ రావు పిల్లలకు నిర్వహించిన అవగాహన, మోటివేషన్ తరగతిని జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి కూర్చొని ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు కష్టపడి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు జీవితాంతం గుర్తుండేలా మంచి బహుమతిని అందించాలని, జీవితం అందమైనదని, ప్రణాళికా ప్రకారం ముందుకు వెళ్లి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని, కోపం, సోమరితనం వీడి ఎప్పటి పనులు అప్పుడు చేసే విధంగా అలవాటు చేసుకోవాలని, సెల్ ఫోన్ వాడకం తగ్గించాలని, నెల రోజులపాటు పూర్తిగా ముట్టుకోవద్దని, మనం చేయగలమనే కాన్ఫిడెన్స్ ను పెంచుకోవాలని, మనం అనుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర నిర్వహణకు అనుమతి ఇవ్వండి

**ఫారెస్ట్ రేంజర్ కు వినతి పత్రం అందజేసిన గిరిజన ఆదివాసీలు**



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క సారక్క వనదేవతల జాతర నిర్వహణకు అనుమతి ఇవ్వాలంటూ ఆదివాసి గిరిజనులు, సమ్మక్క సారక్క జాతర కమిటీ నిర్వాహకులు బుధవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి చాట్ల ఎల్లయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వనదేవతలైన సమ్మక్క సారలమ్మ జాతరను ప్రతి సంవత్సరం బెండాలపాడు గ్రామ శివారులో ఉన్న అటవీ ప్రాంతంలో గిరిజనుల సాంప్రదాయం ప్రకారం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఉన్న వారందరూ తల్లులకు బోనాలు సమర్పించి తమ మొక్కులను సమర్పించుకుంటా మన్నారు. వనదేవతల గద్దెలు అడవిలో ఉన్నందున జాతర నిర్వహించుకునేందుకు అనుమతిని ఇవ్వాలని గ్రామస్తులందరం ఫారెస్ట్ అధికారులను కోరడం జరిగిందన్నారు. ఫారెస్ట్ అధికారులు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన పెద్దలు, జాతర కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను రద్దు చేయాలి





**వామపక్ష పార్టీల రైతు సంఘాల నాయకుల డిమాండ్**

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచ పట్టణంలోని సిఆర్ భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిపిఐ, సిపి(ఐ)ఎం, సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ పార్టీల అనుబంధ రైతు, కార్మిక సంఘాల నాయకత్వంలో నిరసన కార్యక్రమ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అడుసుమిల్లి సాయిబాబు,కె సత్య, వేల్పుల రమేష్ అధ్యక్షత వహించారు. రైతు, కార్మిక సంఘాల నాయకులు బండి నాగేశ్వరరావు కె బ్రహ్మచారి కల్లూరి కిషోర్ లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడాపెత్తందారులకు, పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోసి పెట్టేందుకు రైతులు, కార్మికులకు వ్యతిరేకమైన చట్టాలను తెచ్చిందనిఈ చట్టాలు అమలయితే భారత దేశంలో చిన్న ,సన్న కారు, పేద రైతుల జీవితాలు తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడతాయన్నారు. రైతులను వ్యవసాయానికి దూరం చేసి, ఉపాధి లేకుండా చేసే దుర్మార్గమైన చట్టాలని కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ చట్టాలు అమలయితే సంఘటిత, అసంఘటిత కార్మికులు పని దినాలు,ఉద్యోగ పని భద్రత, జీతాల పెంపు తదితర హక్కులను పూర్తిగా కోల్పోయి వీధిన పడే అవకాశాలు ఉన్నాయని, ఇంతటి దుర్మార్గమైన చట్టాలను తెచ్చి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ పాలకులకు ప్రజా ఉద్యమాలతో బుద్ధి చెప్పాలని. రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ ధలై వాల్ తో చర్చలు జరిపి, అతని ప్రాణాలు కాపాడాలని, కార్మిక, రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సిఐటియు, టియుసిఐ సంఘాల నాయకులుఇట్టి వెంకట్రావు, అన్నారపు వెంకటేశ్వర్లు,నిమ్మల రాంబాబు, తులసి రామ్, వీసంశెట్టి పద్మజ, విశ్వేశ్వర రావు,గోనేల రమేష్ పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారక్క జాతర మొక్కులు చెల్లించిన జనక్ ప్రసాద్





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్,ఐఎన్ టియూసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం మేడారం సమ్మక్క సారక్క జాతర మొక్కులు చెల్లించారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సింగరేణిలో కార్మిక వర్గానికి సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు చేస్తున్నందుకు గాను అలాగే సింగరేణి సంస్థ దినదిన అభివృద్ధి చెంది కార్మికులు ఆయురారోగ్యాలతో వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ మేడారం సమ్మక్క సారలమ్మ కి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజన్ , నరసింహారెడ్డి ధర్మపురి,సమ్మయ్య, వికాస్ యాదవ్ , ఆల్బర్ట్ , ఎండి రజాక్, పితంబర్రావు, ఎస్ కే గౌస్ ,పోశం శ్రీనివాస్ ,కాలవల శ్రీనివాస్, రాజేష్, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్స్ తో పాటు అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తప్పుల తడకగా కాంగ్రెస్ కులగగణ – కొట్టి వెంకటేశ్వరరావు

**బీసీ, ఎస్సీకుల జనాభాను తగ్గించి అగ్రకులాల జనాభాను పెంచారు**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కులగణన మొత్తం తప్పుల తడకగా ఉందని దీన్ని బిఆర్ఎస్ పార్టీ తిరస్కరిస్తుందని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే పేరుతో చేసిన గణాంకాలకు, నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గణంకాలకు పొంతనలేదని ఈ సర్వేను తాము తిరస్కరిస్తున్నట్లు తెలిపారు. 2014లో నుండి 2024 వరకు అగ్రకులాల జనాభా 5% శాతానికి పైగా జనాభా పెరిగినట్లు లెక్కలేసారని, బీసీ జనాభాను మాత్రం 5% శాతం తగ్గినట్లు లెక్క చూపారన్నారు, ఇది బీసీలను అణచి వేసే కుట్ర అని ఎదేవ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా నేడు జరిగిన 17 శాతంగా తగ్గిస్తూ తప్పుడు లెక్కలు చెప్పారన్నారు, అగ్రకులాలలో సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా విద్య ఉపాధి పరంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏ విధంగా నష్టపోతున్నారో ఈ సర్వే తెలుపలేదని, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన హామీలకు తూతూ మంత్రంగా సర్వే చేపట్టి 85 శాతం ఉన్న బహుజనులకు అన్యాయం చేశారని తెలిపారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 10 శాతం తెచ్చుకున్నారని, ఏడు శాతం ఉన్న జనాభా కు ఈడబ్ల్యుఎస్ 10 శాతం రిజర్వేషన్ ఎట్లా వర్తిస్తాయో ప్రజలు కుట్రను గుర్తించాలన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలు కుల ఉద్యమాలతో పాటు రాజకీయ వాటాలను పెంచే ఉద్యమాలను బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# క్యారమ్స్ టోర్నమెంట్‌లో టీమ్ ఛాంపియన్ షిప్ సాధించిన సింగరేణి జట్టు






**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)–** జార?ండ్‌లోని రాంచీ వేదికగాలో సిఎంపిడిఐఎల్ ఆధ్వర్యంలో కోల్ ఇండియా పరిధిలోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్లు తలపడుతున్న కోల్ ఇండియా క్యారమ్స్ టోర్నమెంట్స్‌లలో బుధవారం టీమ్ ఛాంపియన్ షిప్ పోటీలలో సింగరేణి జట్టు చక్కటి ప్రదర్శనతో టీమ్ ఛాంపియన్ షిప్ సాధించినది.డబుల్స్ విభాగంలో సింగరేణి క్రీడాకారుడు బి.శ్రీనివాస్, భూపాలపల్లి ఏరియా, ఓ.మల్లేశ్, బెల్లంపల్లి ఏరియా రన్నర్స్‌గా నిలిచారు. సింగిల్స్ విభాగంలో ఆర్.సృజన్ రావు, శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారుడు ఫైనల్స్ కు అర్హత సాధించాడు.

# ప్రతిరోజు ఈ అరెస్టు లేంది???

**బిఆర్ఎస్ మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ శేషాద్రి వినోద్**






**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రతిరోజు ఈ అరెస్టు లేంది.? అని బిఆర్ఎస్ మండల బీసీ సెల్ ప్రెసిడెంట్ శేషాద్రి వినోద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం మండల బిఆర్ఎస్ బీసీ సెల్ ప్రెసిడెంట్, కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్‌ని లక్ష్మీదేవిపల్లి పోలీసులు బుధవారం ఉదయం అక్రమంగా అరెస్టు చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలందరూ వ్యతిరేకంగా ఉండటాన్ని జీర్ణించుకోలేక ప్రభుత్వ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రశ్నిస్తున్న తనతో పాటు బిఆర్ఎస్ మండల నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు శేషాద్రి వినోద్ పేర్కొన్నారు.

# ఆర్టీసీ సమస్యలను పరిష్కరించాలి -సిఐటియు

**ఇల్లందు డిపో గేటు ఎదుట నిరసన**



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–నేడు దేశ వ్యాపిత నిరసన దినం సందర్భంగా ఆర్టీసీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఇల్లందు డిపో అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు డ్రైవర్, గౌరవాధ్యక్షులు తాళ్లూరు కృష్ణ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు ఉదయం 5 గంటల నుండి ఇల్లందు ఆర్టీసీ డిపో మెయిన్ గేటు వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతూ నిరసన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు తాళ్లూరు కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను ప్రైవేటు పరం చేయకుండా ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు. లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రద్దు చేసిన 26 కార్మిక చట్టాలను పునర్దించాలని, ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని,ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె వి. చారి, నజీర్,చిరంజీవి, అంజన్న, నాగరాజు,మహేశ్వరి, ఉమా, బివి.రత్నం,బి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీకే ఓసిని ప్రైవేటు మేనేజ్మెంట్ కు ఇవ్వొద్దు

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎం కు మెమోరాండం



**కొత్తగూడెంసింగరేణి,సూర్య(మేజర్‌న్యూస్)** - కొత్తగూడెం ఏరియాలో వీకే ఓసి వస్తదని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న కార్మికులకు నిరాశ మిగిలిందని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. ఈ క్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కి ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి కమిటీ తరపున బుధవారం మెమోరాండం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వీకే ఓసిని ప్రైవేటుకు ఇవ్వాలని మేనేజ్మెంట్ వారు నిర్ణయించడం జరిగిందని ఏఐటీయూసీ యూనియన్ దీనిని వ్యతిరేకిస్తున్నదని తెలిపారు. 2003 కోయగూడెంలో జరిగిన సమ్మెతో సింగరేణి మేనేజ్మెంట్, ఏఐటీయూసీతో ఒప్పందం కుదిరిందని, ఆ ఒప్పందంలో మట్టి తీసే పనులు ప్రైవేటు వ్యక్తులతో తీసి, బొగ్గు తీసే పనులను సింగరేణి కార్మికులచే తీయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే వీకే ఓసిని కూడా ఆ ఒప్పందం ప్రకారంగా ఓబీని ప్రైవేట్ వారితో తీసి కోల్ ను సింగరేణి కార్మికుల చే తీయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ మల్లికార్జునరావు, సెంట్రల్ ఆర్గనైజర్ వీరస్వామి, ఏరియా జాయింట్ సెక్రెటరీ జై గట్టయ్య,మైనింగ్ ఇంచార్జి టి శేషగిరిరావు, సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ ఎస్ సుధాకర్, గుమ్మడి వీరయ్య, తిరుపతి, ట్రేడ్స్ మెన్ ఏరియా సాంబమూర్తి, సెక్రెటరీ కూర రమేష్, గౌరీ ప్రసాద్, ఆది రాజేందర్, పాల్గొన్నారు.

## రద్దు చేసిన 26 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి -విఎస్ రావు



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**- కొత్తగూడెం ఆర్టీసీ డిపోలో ఎస్ డబ్ల్యు ఎఫ్ (సిఐటియూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎస్డబ్ల్యుఎఫ్ ఆఫీస్ లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ స్టేట్ సెక్రటరీ వి ఎస్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీలో పనిభారాలు పెరిగాయని, కొత్తగా తీసుకొచ్చే విద్యుత్ బస్సులను కేంద్ర ప్రభుత్వమే, సవరణ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పాలని, ఈ విద్యుత్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ మేనేజ్మెంట్కు అప్పజెప్పి, పూర్తి అక్కులు ఆర్టీసీ మేనేజ్మెంట్ తీసుకోవాలన్నారు. అదేవిధంగా లేబర్ కోడలను రద్దు చేయాలని, రద్దు చేసిన 26 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి, ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికల జరపాలని, తదితర విషయాలను కార్మికుల దృష్టికి తీసుకొచ్చారు. మొదటిగా కార్మికుల పని పరిస్థితులను తెలుసుకొని, వారికి వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు శామ్యూల్ జాకబ్,జిల్లా ఎస్ డబ్ల్యు ఎఫ్ ట్రెజరర్, పర్వీన్, జిల్లా నాయకులు శివరామకృష్ణ, ఎస్డబ్ల్యుఎఫ్ సీనియర్ నాయకులు ఎంఎన్ రెడ్డి, డిపో నాయకులు బి నాగేశ్వరరావు కె శంకర్ ఎస్ కె రఫీ, మహిళా నాయకులు మోహిని కుమారి,సుజాత, రమణ, సబితా, మాధవి, లత, రామకృష్ణ,సోమయ్య, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేసిన మాలలు

### 2011-2024 జనాభా ప్రాతిపదికన వర్గీకరణ వ్యత్యాసం సవరించాలి

### ఎస్సీల మధ్య రాజకీయ చిచ్చు అన్నివర్గాలకు వర్తించవా ??

### మాల మహానాడు జిల్లా కార్యదర్శి ప్రభాకర్, అధ్యక్షుడు సుధాకర్



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)** - మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను మాలమహానాడు మండల అధ్యక్షులు కర్నపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో మాల కమ్యూనిటీ ప్రజలు దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి జిల్లా మాల మహానాడు కార్యదర్శి పరమ ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ మంగళవారం శాసనసభ, శాసనమండలిలో ఎస్సీవర్గీకరణను ఆమోదిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయడం జరిగిందని, ఆ తీర్మానాన్ని మాలలు పూర్తిగా వ్యతిరేకించడం జరుగుతుందని స్పష్టం చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్సీ మాలల జనాభాకు, 2024 ఎస్సీల జనాభాకు ఎలాంటి ప్రామాణికం లేకుండానే జనాభాల లెక్కలను తీసుకొని, హడావుడిగా ప్రభుత్వం వర్గీకరణ చేయడం విచారకరమన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీల మొత్తం జనాభా 62 లక్షలను చూపిస్తూ, వర్గీకరణలో మాత్రం 51 లక్షల జనాభాని మాత్రమే నివేదిక చూపిస్తూ, ఏబిసి 3 భాగాలుగా విభజించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిజెపి పార్టీకి భయపడి, మందకృష్ణ మాదిగ తప్పుల తడకగా చెబుతున్నా జనాభాను చూసి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యుత్సాహం ప్రదర్శించడం, సుమారుగా10 లక్షల మాలల జనాభాను తక్కువగా చేసి చూపిస్తూ రాష్ట్ర ప్రభుత్వ కుట్రలతో వ్యవహరించడం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. ఇదిలా ఉండగా బీసీల జనాభా 21 లక్షలుగా తక్కువ చూపించడం, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పూర్తిగా తప్పుల తడకల పూర్తిగా తేలిపోయిందని, ఎస్సీవర్గీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాలల సంయుక్తంగా అంబేద్కర్ నగర్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర సీఎం రేవంత్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి, వర్గీకరణకు మద్దతు తెలిపే పార్టీలకు, కమ్యూనిటీ పెద్దలకు సైతం మాలల సత్తా ఏందో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాదుదుల బాబు, ప్రసాద్, దాసు, ప్రవీణ్, జ్ఞానానందం, మార్క్, చిరంజీవి, పరమ ఇమ్మాన్యూల్, శ్రీనివాసరావు, ప్రతాప్, రాజు, దిలీప్, మద్దెల నవీన్, అబ్బాస్, సాయమ్మ, అనిత, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

## విజయ విఘ్నేశ్వర ఆలయంలో రోజారమణి ఆధ్వర్యంలో అన్నదానం

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగాసీతారాములు



**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య(మేజర్ న్యూస్)** - సమంత కుంబ్ 2025 శుభ సందర్భముగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి వస్తున్న శుభ సందర్భంలో జీయర్ భక్తురాలు రోజా రమణి కొత్తగూడెంలోని విజయ విఘ్నేశ్వర ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శంకర్ బాబు, కోనేరు చిన్ని, కొడుమూరి శ్రీనివాస్ రావు, అయితా ప్రకాష్, పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంక శ్రీనివాస్, గునపాటి ఆనంద్, జీవీ, నగేష్,విజయ విఘ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన కేంద్ర బడ్జెట్

### నిరసన వ్యక్తం చేస్తున్న రైతు కూలీ సంఘాలు





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** - కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ వ్యవసాయ రంగానికి పూర్తి నష్టం వాటిల్లే విధంగా ప్రవేశపెట్టిందని, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలోని పివైఎల్ జిల్లా నాయకులు గొగ్గెల పాపారావు అధ్యక్షతన అఖిలపక్షం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి, నిరసన కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు, అఖిలపక్ష నాయకులు ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బట్టు ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఈసం చంద్రయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎనగంటి రమేష్ పలువురు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యవసాయ రంగాన్ని బడ్జెట్లో రైతులను విస్మరించడం, కేటాయించకపోవడం రైతాంగ వ్యతిరేక విధానాలతో కేంద్ర ప్రభుత్వ కుయుక్తి, కుట్రలన్నీ బహిర్గతం అయ్యాయని వారు ఆరోపించారు. వ్యవసాయ రంగం నుండి దేశ జిడిపికి 16% అంటే రూ 70 లక్షల కోట్లను అందిస్తుందని, దీనికి జిడిపిలో కేవలం 0.4% బడ్జెట్ 2.51 శాతమే కేటాయిస్తే భారతదేశ వ్యవసాయ రంగం ఎలా ముందుకు వెళుతుందని, ఎలా అభివృద్ధి చెందుతుందని వారు ప్రశ్నించారు. ఫసల్ బీమా యోజనకు 2025-2020లో పూర్తిగా తగ్గించారని, ఆహార సబ్సిడీకి తగ్గించడమే కాక, నిరంతరంగా ఉపాధి హామీ పథకం చేసేవారికి బడ్జెట్ తగ్గించారని, ఎల్ఐసిని ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్యన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతాంగ సమస్య పరిష్కరించేలా వెంటనే బడ్జెట్ రద్దుచేసి వ్యవసాయ రంగానికి మరింత బడ్జెట్ ప్రవేశపెట్టేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బొర్ర వెంకన్న, మెస్సు గోపాల్, బత్తిని సత్యం, గొగ్గెల వెంకటేశ్వర్లు, పివైఎల్ జిల్లా నాయకులు గొగ్గెల పాపారావు, తోట వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారుచేసి, విక్రయిస్తున్న 6 గురు బైండోవర్

### తహశీల్దార్ ఎదుట హాజరుపరచిన ఎక్సైజ్ పోలీసులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** - మండలంలోని వివిధ గ్రామాల్లో నాటుసారా తయారుచేసి, విక్రయిస్తున్న 6 గురిని ఎక్సైజ్ శాఖ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరెంటెంట్ జానయ్య ఆదేశాల మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ సీఐ లావుడియా జయశ్రీ సూచనలతో నాటుసారా విక్రయిస్తున్న వారిని ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు మండల తహశీల్దార్ స్వాతి బిందు ఎదుట హాజరుపరచారు. నాటు సారా తయారు చేసి విక్రయిస్తున్న వారి వివరాలను ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు తెలిపారు. సాయిరాం తండా కు చెందిన తేజావత్ కిషన్, భీమ్లా తండా కు చెందిన బానోత్ కౌసల్య, బాధవత్ రామిని, మాచినపేట కు చెందిన గుగులోత్ బుజ్జి, పాపకొల్లు కు చెందిన గుగులోత్ రాజిలీ, సూరారం కు చెందిన కొర్ర కృష్ణ లుగా తెలిపారు. మరోసారి నాటు సారాయి తయారీ, అమ్మకం జరుపమని పట్టుబడిన వారు తెలిపి, ఒక్కొక్కరు రూ 2 లక్షల బాండ్ పేపర్స్ సమర్పించారు.

# ఇసుక బండ్ల యజమానులను హెచ్చరించిన తాసిల్దార్

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



వ్యక్తిగత అవసరాల పేరుతో ఇసుక అక్రమ వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మధిర తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు హెచ్చరించారు. గృహ అవసరాల కోసం ఇతర అవసరాల కోసం ఇసుకబండ్లతో ఇసుక తోలుతూ మరో ప్రక్క ఇసుక వ్యాపారులకు సహకరిస్తున్నారని మీడియాలో వచ్చిన కథనాలకు బుధవారం ఇసుక బండ్ల యజమానులను తాసిల్ ఆఫీసు నందు సమావేశపరిచారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఏర్పాటుపై సంబరాలు

**ఎర్రుపాలెం,సూర్య మెజర్ న్యూస్ :-**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై చట్టంచేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.ముందుగా వారు రైల్వే స్టేషన్ కూడలి లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసి ఏబి సిడిలుగా ఏర్పాటు చేయడం శుభసూచకమని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేసి ఏబిసిడిలుగా ఏర్పాటు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీను, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబురావు, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, రాజీవ్ గాంధీ సొసైటీ చైర్మన్ మలుపురి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కంచర్ల వెంకట నరసయ్య,కడియం పసుపులేటి వెంకటనారాయణ,పంబి సాంబశివరావు,యన్నం పిచ్చిరెడ్డి, ఎస్ కే జాన్ బాషా, దేవరకొండ ఏసు, పాండురంగారావు, పురుషోత్తమ రాజు, వెంకటనారాయణ, నాగేశ్వరరావు,దేవరకొండ రవి,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా దామోదర రాజనర్సింహకు ఘన సన్మానం

**-తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జున్ను కనకరాజు, రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ, వర్గీకరణ సృష్టికర్త ఎస్సీ సబ్ ప్లాన్ ప్రదాత మాదిగ జాతి ఆణిముత్యం దామోదర రాజనర్సింహను తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాంపల్లి సురేష్ మాదిగ మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షులు ఐలోని బాలకృష్ణ మాదిగ హైదరాబాద్ నగర అధ్యక్షులు కొమ్ము కృష్ణ మాదిగ హైదరాబాద్ యువసేన అధ్యక్షులు భగత్ మాదిగ బోయ వెంకటరమణ మాదిగ టి చక్రవర్తి స్టేట్ సెక్రెటరీ ప్రమోద్ మాదిగ కొండపల్లి మధు మాదిగ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఖమ్మం శివప్రసాద్ మాదిగ అభిలాష మాదిగ శ్రీకాంత్ మాదిగ హైదరాబాద్ సిటీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

# 59 ఉప కులాలకు సంతోషాన్ని కలిగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## -ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ప్రభుత్వం

## -ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ నాలుగు అంశాలను పొందుపరిచి బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన స్ఫూర్తిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులు ఆలోచించి ఏకసభ్య కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేసిందని వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే న్యాయం జరుగుతుందని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కొరకు పోరాడి అమరులైన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుక్కల హనుమంతరావు,పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీలు ముక్తాల రామకృష్ణ,గుడిపాటి ముక్కంటి,మరికంటి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరేపల్లి రవి,మారుగాని అంజయ్య,కుక్కల ఆదాం, వడ్లమూడి ప్రసాదరావు, రిషికేష్,సైదులు,కరుణాకర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ మాదిగలు.....

## - ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో మాదిగలు సంబరాలు..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి 30 ఏళ్ల మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన సిఎం రేవంత్ రెడ్డి కి యావత్ మాదిగ సమాజం రుణపడి ఉంటుందని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ మాదిగ నాయకులు అన్నారు... బుదవారం కూసుమంచి మండల కేంద్రంలోనీ ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాదిగ నాయకులు సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి పటాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగలు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయడానికి మంగళవారం తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి మాదిగలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుందని .. యావత్ మాదిగ సమాజం సిఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు.. వర్గీకరణ విషయంలో మాదిగలకు ఎటువంటి అపోహ వద్దని .. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య ,కూసుమంచి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ




శ్రీనివాస్ రావు , మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య , మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం ,ఇరుగు వెంకన్న , నాయకులు బెల్లంకొండ కిరణ్ కుమార్, అర్వపల్లి మల్లిఖార్జున్, జనార్ధన్, కనకం మైసయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల సత్యనారాయణ, కొండా మహిపాల్, కణితాల నాగన్న, ఎస్ కె. మీరా, బెజవాడ శ్రీకాంత్, శేఖర్ రెడ్డి, సైదులు నాయక్, శోభన్ నాయక్, ఇతర పార్టీల నాయకులు మాతంగి రామస్వామి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు, మండలం నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర సుధాకర్ బాబు**

**-బీటీ రోడ్డుకి నిధులు మంజూరు పట్ల 'భట్టి'కీ కాంగ్రెస్ నాయకుల కృతజ్ఞతలు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



పల్లెల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర సుధాకర్ బాబు అన్నారు. మండల పరిధిలోని నారాయణపురం, చిన్నబీరవల్లి గ్రామాల ప్రజలు , రైతుల యొక్క ఇబ్బందులను గుర్తించి రావినూతల ఆర్ అండ్ బి రోడ్డు నుండి నారాయణపురం మీదుగా చిన్నబీరవల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్ల 33 లక్షల మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు నారాయణపురం గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రిగా మల్లు భట్టి విక్రమార్క అదే బాధ్యతలు చేపట్టిన తర్వాత బీటీ రోడ్డు నిర్మాణం కోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క యొక్క కృషిని ప్రజలు ఎన్నటికీ మరువరని పేర్కొన్నారు. అదేవిధంగా బీటీ రోడ్డుకు నిధులు మంజూరుకు కృషిచేసిన టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మాజీ జడ్పిటిసి మోదుగు సుధీర్, గ్రామ క్లస్టర్ ఇన్చార్జి చేబ్రోలు వెంకటేశ్వరరావు లకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్తినేని తిరుపతయ్య, సూర్యదేవర సుధాకర్ బాబు, కరివేద సుధాకర్, బండి పవన్, కుంటముక్కల ప్రభాకర్, కోట యువరాజు, కోట శ్రీనివాసరావు లు కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి

**-రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.**
**-మార్క్ పేడు నాపేడు ద్వారా మిర్చిని కొనుగోలు చేయాలి.**
**-కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం చేయాలి.**
**-సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.**
**-సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ లు డిమాండ్.**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా మిర్చి బోర్డును ఏర్పాటు మార్ఫెడ్ నాఫెడ్ మిర్చి పంటను కొనుగోలు చేయాలి.రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో మద్దతు ధర చట్టం చేయాలి. రైతులకు పంటలకు పెట్టుబడి సాయం చేయాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో ఉన్న వ్యవసాయ మార్కెట్లో మిర్చి రైతులను మిర్చి పంటను మిర్చికి వస్తున్న ధరలను తెలుసుకోవటానికి మిర్చి మార్కెట్ యార్డుని సిపిఎం ప్రతినిధి బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటను కొనటానికి ప్రత్యేకంగా మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి. మార్ఫెడ్ నా ఫెడ్ మిర్చి పంటను కొనుగోలు చేయాలి. రైతులకు గిట్టుబాటు ధరను కల్పించాలి . రైతులు అసలే నకిలీ విత్తనాల తోటి మోసపోతా ఉన్నారు. అంతేకాకుండా మిర్చి పంటకు ఎకరాకు లక్షల రూపాయలు పెట్టుబడి అవుతుంది మిర్చి ధర గత సంవత్సరం ఒక క్వింటాలకు 25 వేల రూపాయలకు పలికిన ధర ఈ సంవత్సరం జెండా పాట 15 వేల రూపాయలు చేయడం 13వేల రూపాయలు రైతుల నుంచి కొనుగోలు చేయడం జరుగుతా ఉంది. 80% ఉంది మిర్చి రైతులు తమ మిర్చిని నాణ్యతగా చేస్తున్నారు కానీ జెండా ప్రకారం కొనుగోలు చేయడం లేదు అందరి రైతుల దగ్గర కూడా జెండా పాట ప్రకారం కొనుగోలు చేయాలి. అలా చేయని పక్షంలో రైతులు చాలా నష్టపోతా ఉన్నారు. పైన మార్కెట్లు మిర్చి పంట ఎక్కువ దిగుబడి పెరుగుతుండటం చూసి పైన ఖరీదార్లు రేట్లు తగ్గించి కొనడం ఆ విధంగా ఇక్కడ ఖరీదారులు కూడా రేట్లు తగ్గించి కోనడం జరుగుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం పత్తికి గాని మిర్చి కి గాని కనీసం మద్దతు ధర ప్రకటించకుండా మార్ఫెడ్ విధానాన్ని నా ఫేడు విధానాన్ని తీసుకురావాలని దాని ద్వారా మిర్చి ఖరీదును చేయాలని ఆ విధంగా రైతుకి కనీస మద్దతు ధర ప్రకటించాలని. ఢిల్లీలో రైతులు ఒక సంవత్సర కాలం నుండి తమ హక్కుల కోసం మద్దతు ద్వారా కావాలని పోరాటాలు చేస్తా ఉంటే ఢిల్లీలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మోడీ ఏమి పట్టించుకోకుండా మౌనంగా ఉంటున్నాడు వెంటనే రైతుల సమస్యలు తెలుసుకొని రైతు నాయకులను చర్చలకు పిలిచి వాళ్ల సమస్యల పరిష్కారం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాంటప్పుడే రైతు క్షేమంగా ఉంటాడని లేనిపక్షంలో రైతులు చాలామంది పెట్టుబడి కూడా రాకుండా నష్టపోతారని కాబట్టి వెంటనే కేంద్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతు భరోసా గాని పెట్టుబడి సహాయం గాని రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయాలని మద్దతు ధర కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రైతులను కలుపుకొని ప్రజా ఆందోళనలో చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మార్కెట్ చైర్మన్ హనుమంతరావు గారిని మరియు మార్కెట్ కార్యదర్శిని కలిసి రైతుల సమస్యలను వివరించడం జరిగింది ప్రతిరోజు కూడా చైర్మన్ హనుమంతరావు గారు మరియు కార్యదర్శి గారు మార్కెట్లో పర్యవేక్షణ చేయాలని రైతుల నుండి ఖరీదార్లు సరైన ధరలను కొనుగోలు చేసే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్,యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, షేక్ మీరా సాహెబ్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనపల్లి శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ సైదులు, షేక్ హిమామ్,యర్రా రంజిత్, శీలం వీరబాబు, వ్యాపార వర్గాల నాయకులు పోతురాజు జార్జి, బండారు వీరబాబు, బజ్జూరి రమణారెడ్డి, పగడాల మోహన్రావు, ఈశ్వర్, మేడబోయిన లింగయ్య, రంగు హనుమంత చారి, షేక్ బాబు, మహిళా సంఘం త్రి టౌన్ అధ్యక్షురాలు బండారు సునీత, పాల్గొన్నారు.

# జమలాపురం పాఠశాలకు పూర్వ విద్యార్థులు బెంచీలు వితరణ.



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని జమలాపురం ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రమేష్ గద్దల కిరణ్ డెస్క్ బెంచ్ లను ప్రధానోపాధ్యాయు రాలు నాగులంచ జ్యోతి శ్రీ కి బుధవారం అందించారు.రమేష్ ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్నారు. కిరణ్ ప్రస్తుతం ఇండియన్ బోర్డర్ సెక్యూరిటీలో పనిచేస్తున్నారు. వీరిరువురు దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్నప్పటికీ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని విద్యార్థుల సమస్యలను తెలుసుకొని డెస్క్ బెంచీలను అందించినందుకు హెచ్ఎం జ్యోతి శ్రీ వారిని అభినందించారు.వీరిని ఆదర్శంగా తీసుకొని పాఠశాల పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేములపల్లి బాలకృష్ణ, వీరమాచినేని వత్సల దేవి, పద్మజ సోమలక్ష్మి యాకోబు,తిరుమల, సుమలత,కాకుమాను లక్ష్మి,గ్రామస్తులు ముల్లంగి గాబ్రియేలు,లాజర్,గద్దల రాజశేఖర్,మేషపోగు శ్రీనివాసరావు,గద్దల కిషోర్,దాతల కుటుంబ సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యులు గంగరాజు జన్మదిన వేడుకలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 5 :**
మండల పరిధి తాళ్ళూరు వెంకటాపురం ఎస్సీ (మాలపల్లి) గ్రామ కమిటీ అధ్వర్యంలో బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రముఖ ప్రజా వైద్యులు వేము గంగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అందులో బాగంగా అంబేద్కర్ కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతీ ఒక్కరికీ వైద్య రంగంలో వైద్యం అందిస్తూ ప్రతీ ఒక్కరికీ ఒక గొప్ప దేవుడుగా వారి హృదయాల్లో నిలిచి పోయిన మన గంగరాజుకు జన్మదినం సందర్భంగా ప్రతీ ఒక్కరూ పేరు పేరున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ శ్రీనివాసరావు, సోంభత్తిని కృష్ణ,జొన్నలగడ్డ శ్రీనివాసరావు వినుకొండ రాంబాబు జొన్నలగడ్డ బాలు కందిమళ్ళ సురేష్ సుదర్శన్ కె సుందరావు కె బాలు వి సుందరరావు మర్శకట్ల దేవిడ్,(చిన్న) మర్శకట్ల దేవిడ్, జొన్నలగడ్డ అనిల్ భాస్కరరావు రాజా మర్శకట్ల చిన్నదరగయ్య, దాసు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా రిజిస్టర్ అధికారి

**-సబ్ రిజిస్టర్, సిబ్బందిని మెచ్చుకున్న జిల్లా రిజిస్టర్ అధికారి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించారు. రిజిస్ట్రేషన్ పేపర్లు, సిస్టమ్‌లు, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన పబ్లిక్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, లతో మాట్లాడారు. అధికారులు ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా, అన్ని పత్రాలు ఉన్నా తిప్పుకుంటున్నారా అని అడిగారు. పబ్లిక్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సమాధానం ఇస్తూ రిజిస్ట్రేషన్లలో ఎలాంటి ఇబ్బందులు లేవని, సామాన్యులకు సైతం రిజిస్ట్రేషన్ సులువుగా అవుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. పెండింగ్ లెకుండా సబ్ రిజిస్టర్ మేడం మంచిగా పని చేస్తున్నారని పబ్లిక్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అనందం వ్యక్తపరిచారు. 257 సర్కులర్ ప్రకారం జరిగిన రిజిస్ట్రేషన్లు గురించి రియల్ ఎస్టేట్లు వ్యాపారులు, పబ్లిక్, ఇబ్బందులు పడుతున్నట్లు జిల్లా రిజిస్టర్ అధికారికి దృష్టికి తీసుకెళ్లారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్ళి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తానని జిల్లా రిజిస్టర్ అధికారి హామీ ఇచ్చారు.

# ఎడ్లబంజర్ లో చైన్ స్నాచర్ అలజడి

**-పోలీసుల అదుపులో చైన్ స్నాచర్,- వెంబడించి దొంగని పట్టుకున్న ఎస్సై కే. వెంకటేష్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
వియ్యం బంజర ఎస్సై వెంకటేష్ చాకచక్యంతో చైన్ స్నాచర్ ని వెంబడించి పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు.పెనుబల్లి మండలంలో యడ్ల బంజర్ గ్రామంలో చైన్ స్నాచర్ అలజడి సృష్టించాడు. ఎడ్ల బంజర్ గ్రామంలో రోడ్డు ప్రక్కన షాపు లో నీళ్లు తాగి షాపు యజమాని ఇప్పిరి శెట్టి రాము మెడలోని బంగారపు గొలుసుని పారిపోతుండగా అడ్డగించి కేకలు వేయడంతో పారిపోయే ప్రయత్నం చేశాడు. స్థానికులు వియ్యం బంజర స్టేషన్ కి సమాచారం ఇవ్వడంతో ఎస్సై వెంకటేష్ సిబ్బందితో క్షణాల్లో సంఘటన స్థలానికి చేరుకుని పారిపోతున్న దొంగని చాకచక్యంగా వ్యవహరించి అదుపులోకి తీసుకున్నారు. బంగారు గొలుసుని స్వాధీనం చేసుకొని దొంగను పోలీస్ స్టేషన్ తరలించారు. బాధితుడు ఇప్పిరి శెట్టి రాము ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టారు. సమాచారం ఇచ్చిన వెంటనే పారిపోతున్న దొంగను పట్టుకున్న ఎస్ ఐ వెంకటేష్ కి ఎడ్ల బంజర గ్రామస్తులు అభినందనలు తెలిపారు.